# యెహెజ్కేలు 39వ అధ్యాయము

మరియు నరపుత్రుడా, గోగునుగూర్చి ప్రవచనమెత్తి ఇట్లనుము– ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా–
రోషునకును మెషెకునకును తుబాలునకును అధిపతివైన గోగూ, నేను నీకు విరోధినై యున్నాను. 2 నిన్ను వెనుకకు
త్రిప్పి నడిపించి, ఉత్తరదిక్కున దూరములో ఉన్న నిన్ను బయలుదేరదీసి ఇశ్రాయేలీయుల పర్వతములకు రప్పించి
3 నీ యెడల చేతిలోనున్న నీ వింటిని క్రింద పడగొట్టెదను, నీ కుడిచేతిలో నున్న బాణములను క్రింద పడవేసెదను,4
నీవును నీ సైన్యమును నీతోనున్న జనులందరును ఇశ్రాయేలు పర్వతములమీద కూలుదురు, నానావిధమైన క్రూర
పక్షులకును దుష్టమృగములకును ఆహారముగా నిన్ను ఇచ్చెదను. 5 నీవు పొలము మీద కూలుదువు, నేనేమాట
యిచ్చి యున్నాను. ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. 6 నేను మాగోగు మీదికిని ద్వీపములలో నిర్విచారముగా
నివసించువారిమీదికిని అగ్ని పంపెదను, అప్పుడు నేను యెహోవానైయున్నానని వారు తెలిసికొందురు. 7 నేను
యెహోవానై యున్నానని అన్యజనులు తెలిసికొనునట్లు ఇక నా పరిశుద్ధ నామమునకు దూషణ కలుగనియ్యక, నా
జనులగు ఇశ్రాయేలీయుల మధ్య దానిని బయలుపరచెదను. 8 ఇదిగో అది వచ్చుచున్నది, కలుగబోవుచున్నది,
నేను తెలియజేసిన సమయమున అది జరుగును; ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. 9 ఇశ్రాయేలీయుల పట్టణములలో
నివసించువారు బయలుదేరి, కవచములను డాళ్లను కేడెములను విండ్లను బాణములను గదలను ఈటెలను తీసికొని
పొయ్యిలో కాల్చుదురు, వాటివలన ఏడు సంవత్సరములు అగ్ని మండును. 10 వారు పొలములో కట్టెలు ఏరుకొనకయు
అడవులలో మ్రానులు నరుకకయునుండి, ఆయుధములు పొయ్యిలో కాల్చుచుందురు, తమ్మును దోచుకొనినవారిని
తామే దోచుకొందురు, తమ సొమ్ము కొల్లపెట్టినవారి సొమ్ము తామే కొల్లపెట్టుదురు; ఇదే ప్రభువగు యెహోవా
వాక్కు. 11 ఆ దినమున గోగువారిని పాతిపెట్టుటకై సముద్రమునకు తూర్పుగా ప్రయాణస్థులు పోవు లోయలో
ఇశ్రాయేలు దేశమున నేనొక స్థలము ఏర్పరచెదను; గోగును అతని సైన్యమంతటిని అక్కడి జనులు పాతిపెట్టగా
ప్రయాణస్థులు పోవుటకు వీలులేకుండును, ఆ లోయకు హమోన్గోగు అనుపేరు పెట్టుదురు. 12 దేశమును
పవిత్రపరచుచు ఇశ్రాయేలీయులు ఏడు నెలలు వారిని పాతిపెట్టుచుందురు. 13 నేను ఘనము వహించు దినమున
దేశపు జనులందరు వారిని పాతిపెట్టుదురు; దానివలన వారు కీర్తి నొందెదరు; ఇదే యెహోవా వాక్కు 14 దేశమును
పవిత్రపరచుటకై దానిలోనున్న కళేబరములను పాతిపెట్టువారిని, దేశమును సంచరించి చూచుచు వారితోకూడ
పోయి పాతిపెట్టువారిని నియమించెదరు. ఏడు నెలలైన తరువాత దేశమునందు తనిఖీ చేసెదరు. 15 దేశమును
సంచరించు చూచువారు తిరుగు లాడుచుండగా మనుష్యశల్య మొకటియైనను కనబడిన యెడల పాతిపెట్టువారు
హమోన్గోగు లోయలో దానిని పాతిపెట్టువారు హమోన్గోగు లోయలో దానిని పాతిపెట్టువరకు అక్కడ వారేదైన ఒక
ఆనవాలు పెట్టుదురు. 16 మరియు హమోనా అను పేరుగల ఒక పట్టణముండును. ఈలాగున వారు దేశమును
పవిత్రపరచుదురు. 17 నరపుత్రుడా, ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా – సకల జాతుల పక్షులకును
భూమృగముల కన్నిటికిని యీ సమాచారము తెలియజేయుము– నేను మీ కొరకు వధించు బలికి నలుదిక్కులనుండి
కూడిరండి; ఇశ్రాయేలీయుల పర్వతములమీద నొక గొప్ప బలి జరుగును, మీరు మాంసము తిందురు రక్తము
త్రాగుదురు; 18 బలాఢ్యుల మాంసము తిందురు భూపతుల రక్తమును త్రాగుదురు; బాషానులో క్రొవ్విన

పొట్టేళ్లయొక్కయు గొఱ్ఱెపిల్లల యొక్కయు మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తము త్రాగుదురు. 19 నేను మీ
కొరకు బలి వధింపబోవుచున్నాను, మీరు కడుపార క్రొవ్వు తిందురు, మత్తు కలుగునంతగా రక్తము త్రాగుదురు. 20
నేనేర్పరచిన పంక్తిని కూర్చుండి గుఱ్ఱములను రౌతులను బలాఢ్యులను ఆయుధస్థులను మీరు కడుపార భక్షింతురు,
ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. 21 నా ఘనతను అన్యజనులలో అగుపరచెదను, నేను చేసిన తీర్పును వారిమీద
నేను వేసిన నా హస్తమును అన్యజనులందరు చూచెదరు. 22 ఆ దినము మొదలుకొని నేనే తమ దేవుడైన
యెహోవానైయున్నానని ఇశ్రాయేలీయులు తెలిసికొందురు. 23 మరియు ఇశ్రాయేలీయులు తమ దోషమునుబట్టి
చెరలోనికి పోయిరనియు వారు విశ్వాసఘాతుకులైనందున నేను వారికి పరాఙ్ముఖుడనై వారు ఖడ్గముచేత కూలునట్లుగా
వారిని బాధించు వారికి అప్పగిచితివనియు అన్యజనులు తెలిసికొందురు. 24 వారి యపవిత్రతను బట్టియు అతిక్రమ
క్రియలను బట్టియు నేను వారికి పరాఙ్ముఖుడనై వారికి ప్రతికారము చేసితిని. 25 కాబట్టి ప్రభువగు యెహోవా
సెలవిచ్చునదేమనగా – నా పరిశుద్ధ నామమునుబట్టి రోషము కలిగినవాడనై యాకోబు సంతతివారిని చెరలోనుండి
రప్పించెదను, ఇశ్రాయేలీలందరి యెడల జాలిపడెదను. 26 వారు నా యెడల తాము చూపిన విశ్వాస ఘాతుకమును
తమ అవమానమును తాము భరించుదురు. నేను అన్యజనులందరిలో నుండి వారిని సమకూర్చి వారి శత్రువుల
దేశములో నుండి రప్పించిన తరువాత వారు సురక్షితముగా నిర్భయముగాను తమ దేశములో నివసించునప్పుడు27
వారియందు అన్యజనులనేకముల యెదుట నన్ను పరిశుద్ధపరచుకొందును. 28 అన్యజనులలోనికి వారిని చెరగా
పంపి వారిలో ఎవరిని ఇకను అచ్చట ఉండనియ్యక తమ దేశమునకు వారిని సమకూర్చిన సంగతిని బట్టి నేను
తమ దేవుడనై యెహోవానైయున్నానని వారు తెలిసికొందురు. 29 అప్పుడు ఇశ్రాయేలీయులమీద నేను నా
ఆత్మను కుమ్మరించెదను గనుక నేనికను వారికి పరాఙ్ముఖుడనై యుండను; ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.

# Ezekiel 39

1 Therefore, thou son of man, prophesy against Gog, and say, Thus saith the Lord GOD; Behold, I am against thee, O Gog, the chief prince of Meshech and Tubal:

2 And I will turn thee back, and leave but the sixth part of thee, and will cause thee to come up from the north parts, and will bring thee upon the mountains of Israel:

3 And I will smite thy bow out of thy left hand, and will cause thine arrows to fall out of thy right hand.

4 Thou shalt fall upon the mountains of Israel, thou, and all thy bands, and the people that is with thee: I will give thee unto the ravenous birds of every sort, and to the beasts of the field to be devoured.

5 Thou shalt fall upon the open field: for I have spoken it, saith the Lord GOD.

6 And I will send a fire on Magog, and among them that dwell carelessly in the isles: and they shall know that I am the LORD.

[7]So will I make my holy name known in the midst of my people Israel; and I will not let them pollute my holy name any more: and the heathen shall know that I am the LORD, the Holy One in Israel.

[8]Behold, it is come, and it is done, saith the Lord GOD; this is the day whereof I have spoken.

[9]And they that dwell in the cities of Israel shall go forth, and shall set on fire and burn the weapons, both the shields and the bucklers, the bows and the arrows, and the handstaves, and the spears, and they shall burn them with fire seven years:

[10]So that they shall take no wood out of the field, neither cut down any out of the forests; for they shall burn the weapons with fire: and they shall spoil those that spoiled them, and rob those that robbed them, saith the Lord GOD.

[11]And it shall come to pass in that day, that I will give unto Gog a place there of graves in Israel, the valley of the passengers on the east of the sea: and it shall stop the noses of the passengers: and there shall they bury Gog and all his multitude: and they shall call it The valley of Hamongog.

[12]And seven months shall the house of Israel be burying of them, that they may cleanse the land.

[13]Yea, all the people of the land shall bury them; and it shall be to them a renown the day that I shall be glorified, saith the Lord GOD.

[14]And they shall sever out men of continual employment, passing through the land to bury with the passengers those that remain upon the face of the earth, to cleanse it: after the end of seven months shall they search.

[15]And the passengers that pass through the land, when any seeth a man's bone, then shall he set up a sign by it, till the buriers have buried it in the valley of Hamongog.

[16]And also the name of the city shall be Hamonah. Thus shall they cleanse the land.

[17]And, thou son of man, thus saith the Lord GOD; Speak unto every feathered fowl, and to every beast of the field, Assemble yourselves, and come; gather yourselves on every side to my sacrifice that I do sacrifice for you, even a great sacrifice upon the mountains of Israel, that ye may eat flesh, and drink blood.

[18]Ye shall eat the flesh of the mighty, and drink the blood of the princes of the earth, of rams, of lambs, and of goats, of bullocks, all of them fatlings of Bashan.

[19]And ye shall eat fat till ye be full, and drink blood till ye be drunken, of my sacrifice which I have sacrificed for you.

[20]Thus ye shall be filled at my table with horses and chariots, with mighty men, and with all men of war, saith the Lord GOD.

[21]And I will set my glory among the heathen, and all the heathen shall see my judgment that I have executed, and my hand that I have laid upon them.

[22]So the house of Israel shall know that I am the LORD their God from that day and forward.

[23]And the heathen shall know that the house of Israel went into captivity for their iniquity: because they trespassed against me, therefore hid I my face from them, and gave them into the hand of their enemies: so fell they all by the sword.

[24]According to their uncleanness and according to their transgressions have I done unto them, and hid my face from them.

[25]Therefore thus saith the Lord GOD; Now will I bring again the captivity of Jacob, and have mercy upon the whole house of Israel, and will be jealous for my holy name;

[26]After that they have borne their shame, and all their trespasses whereby they have trespassed against me, when they dwelt safely in their land, and none made them afraid.

[27]When I have brought them again from the people, and gathered them out of their enemies' lands, and am sanctified in them in the sight of many nations;

[28]Then shall they know that I am the LORD their God, which caused them to be led into captivity among the heathen: but I have gathered them unto their own land, and have left none of them any more there.

[29]Neither will I hide my face any more from them: for I have poured out my spirit upon the house of Israel, saith the Lord GOD.